



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం, మార్చి 3, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-


# ఎస్ఎల్‌బీసీ సొరంగ ప్రమాదం.. రంగంలోకి రోబోలు! : సీఎం రేవంత్

**ఎస్ఎల్‌బీసీ సొరంగం వద్ద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**చిక్కుకుపోయిన కార్మికుల వెలికితీతకు అవాంతరాలు**

**మరో రెండు, మూడు రోజుల్లో సమస్యకు పరిష్కారం దొరుకుతుంది**

**రోబోలను కూడా వినియోగించే ప్రయత్నాలు చేస్తాం**

**సహాయక చర్యల్లో 11 సంస్థలు నిరంతరాయంగా పనిచేస్తున్నాయి..**

**జీపీఆర్‌తో తొలుత గుర్తించిన చోట కార్మికుల ఆనవాళ్లు దొరకలేదు**

**ఈ ప్రమాదం అనుకోకుండా జరిగింది..ప్రభుత్వ నిర్లక్ష్యం లేదు..**

**ఇది మనందరి సమస్య.. ఏకతాటిపై నిలబడదామన్న సీఎం**

**సహాయక చర్యల పర్యవేక్షణ.. నిపుణులతో సమీక్ష**



నాగర్‌కర్నూల్: ఎస్ఎల్‌బీసీ సొరంగ ప్రమాదంలో చిక్కుకున్న 8 మంది కార్మికులను బయటకు తీసేందుకు తీవ్ర అవాంతరాలు ఎదురవుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. మరో రెండు, మూడురోజుల్లో సమస్యకు పరిష్కారం దొరుకుతుందని అన్నారు. రోబోలను సైతం వినియోగించి కార్మికులను వెలికితీసే ప్రయత్నాలను చేస్తామని వెల్లడించారు. మళ్లీ ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా సహాయక చర్యలను చేపడుతున్నామని వివరించారు. ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంట వద్దనున్న ఎస్ఎల్‌బీసీ సొరంగం వద్దకు చేరుకున్న ఆయన సహాయక చర్యలను పర్యవేక్షించారు. మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, బాలునాయక్‌తో కలిసి నిపుణులతో సహాయక చర్యలపై సమీక్షించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.

**ప్రాజెక్టుపై బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం**

'ఫ్లోరైడ్ పీడిత నల్లగొండ జిల్లాతో పాటు మహబూబ్‌నగర్ జిల్లాకు చిరకాల వాంఛగా ఉన్న ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుపై గత ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చూపింది. పదేళ్లలో కనీసం 3 కి.మీ కూడా పూర్తిచేయలేదు. బిల్లులు ఇవ్వకుండా కాంట్రాక్టు కంపెనీని ఇబ్బంది పెట్టారు. కరెంట్ బిల్లులు చెల్లించలేదని విద్యుత్‌ను కట్ చేయడంతో మోటార్లు నడవని పరిస్థితి నెలకొంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అన్ని జాగ్రత్తలు తీసుకుని పనులు ప్రారంభించింది. టన్నెల్ బోరింగ్ మిషన్ మరమ్మతు కోసం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని అమెరికా పంపి స్పేర్‌పార్ట్స్‌ను తెప్పించాం. ప్రాజెక్టు పూర్తయితే రూపాయి ఖర్చు లేకుండానే 30 టీఎంసీల నీరు గ్రావిటీ ద్వారా 4 లక్షల ఎకరాలకు అందుతుంది. మేము శాశ్వత పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తుంటే అనుకోకుండా దుర్ఘటన జరిగింది. ఇందులో ప్రభుత్వ నిర్లక్ష్యం లేదు. ఇది మనందరి సమస్య..విపత్తు విషయంలో రాజకీయాలకు అతీతంగా అందరూ అండగా ఉండాలి..' అని సీఎం విజ్ఞప్తి చేశారు.

**దేశంలోని వ్యవస్థలన్నీ ఇక్కడే ఉన్నాయి..**

'దేశ భద్రత కోసం కష్టపడే ఆర్మీ వ్యవస్థ ఇక్కడ పనిచేస్తోంది. టన్నెల్ నిపుణులు, ప్రైవేటు ఏజెన్సీలతో పాటు దేశంలో ఉన్న వ్యవస్థలన్నీ ఇక్కడ ఉన్నాయి. మొత్తం 11 సంస్థలు నిరంతరాయంగా పనిచేస్తున్నాయి, వారందరినీ అభినందిస్తున్నా. ప్రమాద స్థలంలో మట్టి, నీరు ఎక్కువగా ఉండటం, కన్వేయర్ బెల్టు రిపేరులో ఉండటంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సోమవారం సాయంత్రానికి బెల్టు అందుబాటులోకి వస్తుంది. జీపీఆర్ గుర్తించిన చోట కార్మికుల ఆనవాళ్లు దొరకలేదు. ప్రభుత్వం ఇంకా పట్టుదల, చిత్తశుద్ధితో సహాయక చర్యలను చేపడుతోంది. ప్రమాదం జరిగిన గంటలోనే ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావులను సంఘటన స్థలానికి పంపా.

**ప్రధాని మోదీతోనూ మాట్లాడా..**

దేశంలోని వ్యవస్థలతో పాటు మంత్రులు ఇక్కడే ఉండి

(మిగతా 2వ పేజీలో)



## ఏపీలో ప్రతి నియోజకవర్గంలో ఒక మోడల్ స్కూల్: మంత్రి నారా లోకేశ్

**లీప్ అమలుపై మంత్రి నారా లోకేశ్ సమీక్ష**

**గవర్నర్ నేతృత్వంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్లతో త్వరలో సమావేశం**

**ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్, జీఓ 117కు ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై రేపు శాసనసభ్యులతో వర్క్ షాపు**

దేశంలోనే అత్యుత్తమ ప్రమాణాలతో రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక మోడల్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో భాగంగా లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (లీప్) ప్రోగ్రామ్ అమలుకు చేపట్టాల్సిన చర్యలు, ప్రణాళికలపై పాఠశాల విద్య, ఇంటర్మీడియట్, ఉన్నత విద్య శాఖ అధికారులతో నిన్న ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్, జీవో 117కు ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై ఈ నెల 3వ తేదీన శాసనసభ్యులతో వర్క్ షాప్ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఉన్నత విద్యలో మార్పులు, ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ మెరుగుదల తదితర అంశాలపై చర్చించేందుకు గవర్నర్ నేతృత్వంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్లతో త్వరలో సమావేశం ఏర్పాటు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పీజీ ఫీజు రీఎంబర్స్‌మెంట్ పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలని చెప్పారు. అమరావతిలో ఏఐ వర్సిటీ, స్పోర్ట్స్ వర్సిటీ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పాఠశాల విద్య కార్యదర్శి కోన శశిధర్, డైరెక్టర్ విజయరామరాజు, ఇంటర్మీడియట్ విద్య డైరెక్టర్ కృతికా శుక్లా, సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు, ఉన్నత విద్యామండలి చైర్మన్ కె.మధుమూర్తి, కాలేజి ఎడ్యుకేషన్ డైరెక్టర్ నారాయణ భరత్ గుప్తా, స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఎండీ గణేష్ కుమార్, కేపీఎంజీ ప్రతినిధులు నారాయణన్ రామస్వామి, సౌమ్య వేలాయుధం, వి.మాధవన్ తదితరులు పాల్గొన్నారు.

## శాశ్వత శాంతిని పునరుద్ధరించండి

**మణిపూర్‌లో 8 కల్లా ప్రజలు స్వేచ్ఛగా రాకపోకలు సాగించేలా చర్యలు తీసుకోవాలి**

**అడ్డంకులు సృష్టించడానికి ప్రయత్నిస్తే కఠినచర్యలే**

**అంతర్జాతీయ సరిహద్దు వెంబడి వీలైనంత త్వరగా కంచె నిర్మాణం పూర్తి చేయాలి**

**మణిపూర్ భద్రతా పరిస్థితిపై జరిగిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో అమిత్ షా**



న్యూఢిల్లీ: రాష్ట్రపతి పాలనలో ఉన్న మణిపూర్‌లో శాశ్వత శాంతిని పునరుద్ధరించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఉన్నతాధికారులను ఆదేశించారు. మార్చి 8 నుంచి మణిపూర్‌లోని అన్ని రహదారులపై ప్రజలు స్వేచ్ఛగా రాకపోకలు సాగించేందుకు అనువైన వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. శాంతిని పునరుద్ధరించే విషయంలో అడ్డంకులు సృష్టించడానికి ప్రయత్నించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అమిత్ షా దిశానిర్దేశం చేశారు. మణిపూర్ భద్రతా పరిస్థితిపై శనివారం న్యూఢిల్లీలో జరిగిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశానికి అధ్యక్షత వహించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా పలు కీలక ఆదేశాలు చేశారు. ఈ సమావేశంలో మణిపూర్ గవర్నర్, అజయ్‌కుమార్ భల్లా, కేంద్ర హోం కార్యదర్శి

(మిగతా 2వ పేజీలో)



## మేడిగడ్డ ప్రమాదం కుట్రపూరితం: కేటీఆర్

రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండలం దేవునిగుట్ట తాండాలో సాగు నీరందక ఎండిపోతున్న పంటలను మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ ఉన్నప్పుడు కాళేశ్వరం నుంచి నీళ్లు వస్తాయన్న ఆశతో వరి పంట వేసుకున్నారు. కేసీఆర్‌పై కోపంతో కాళేశ్వరం నుంచి కుట్రపూరితంగా రేవంత్ నీళ్లు ఇవ్వకుండా చేస్తున్నారంటూ వ్యాఖ్యానించారు. "దేవునిగుట్ట తండాలో వరి నాట్లు వేసుకున్నారు. రుణమాఫీ కాలేదు, రైతుబంధు రాలేదు. కాలం తెచ్చిన కరువు కాదిది.. రేవంత్ తెచ్చిన కరువు. గత ప్రభుత్వంలో అప్పర్ మానేర్ నింపి ఎర్రటి ఎండలో నీళ్లు ఇచ్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిది. ఇప్పటికైనా ప్రభుత్వం బుద్ధి తెచ్చుకుని రైతులకు సాగునీరు ఇచ్చి ఆదుకోవాలి. మల్కపేట రిజర్వాయర్‌కు నీళ్లు విడుదల చేసి రైతులకు నీళ్లు ఇవ్వాలి. ఒక వేళ నీళ్లు ఇవ్వకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగుతాం" అని కేటీఆర్ హెచ్చరించారు.

## నేడు ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు

**కరీంనగర్, నల్లగొండలో కౌంటింగ్‌కు ఏర్పాట్లు**

**సాయంత్రానికి తేలనున్న రెండు ఉపాధ్యాయ ఎమ్మెల్సీల ఫలితం**

**గ్రాడ్యుయేట్ ఫలితానికి రెండు రోజుల సమయం!**



కరీంనగర్/నల్లగొండ: ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్‌కు ఏర్పాటు పూర్తయ్యాయి. ఈ మేరకు కరీంనగర్, నల్లగొండలలో ఓట్ల లెక్కింపునకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. రెండు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఫలితాలు సోమవారం సాయంత్రం లోగా వెల్లడికానున్నాయి. పట్టభద్రుల ఓట్ల లెక్కింపు ఫలితం రావడానికి రెండు రోజుల సమయం పట్టే అవకాశముంది. కరీంనగర్–ఆదిలాబాద్–నిజామాబాద్–మెదక్ పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఉదయం 8 గంటల నుంచి కరీంనగర్ జిల్లాకేంద్రంలోని

(మిగతా 2వ పేజీలో)

# జనం సమస్యలే కాదు-సంక్షేమంలోనూ ముందుంటారు
# ప్రెస్‌క్లబ్ ఉచిత వైద్య శిబిరం అభినందనీయం

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన













కాప్రా,వార్త మిర్రర్,మర్చి 02:కాప్రా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందించదగ్గవని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం టి.జి.ఐ.ఐ.సి కాలనీ లోని కాప్రా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యశిభిరాన్ని స్థానిక ఏఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, సింగిరెడ్డి దన్ పాల్ రెడ్డి,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి లతో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టులు సమస్య పరిష్కారానికి ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారధి పని చేయడమే కాకుండా,కాప్రా ప్రెస్ క్లబ్ గ్రేటర్ హైదరాబాద్ లోనే ఆదర్శంగా ఉందని పేర్కొన్నారు.ఆరోగ్యం పట్ల జాగ్రత్తలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించడం, జర్నలిస్టులందరు ఒక సమూహంగా కాప్రా ప్రెస్ క్లబ్ వేదికగా సేవా కార్యక్రమాలు చేయడం హర్షనీయమన్నారు.ప్రెస్‌క్లబ్ అభివృద్ధికి,జర్నలిస్టుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఉచిత వైద్య శిబిరంలో 105 మంది పాల్గొని బిపి,షుగర్,ఈసీజీ,బిఎంఐ, డెంటల్ పరీక్షలు చేయించుకున్నారు.యశోద ఆసుపత్రి సికింద్రాబాద్ డా.పి.సుప్రియ,సీనియర్ మేనేజర్ పి.నరసింహ రెడ్డి,అసిస్టెంట్ మేనేజర్ కె.మహేష్,ఈసిజి,బీపి,షుగర్, జనరల్ డాక్టర్ కన్సల్టేషన్,ఆర్య మల్టీ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్,హైదరాబాద్ లైన్స్ క్లబ్ భావన అధ్యక్షులు డాక్టర్ హేమంత్ కుమార్,డాక్టర్ రషీద్, సత్యనారాయణ,గణేష్,జోనల్ చైర్ పర్సన్ లైన్ రమాదేవి, లైన్ సుబ్బారావు,లైన్ శ్రీలక్ష్మి తదితరులు సహకారంతో ఉచిత వైద్య సభ్యుల నిర్వహించామని ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు తెలిపారు.వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్యం పట్ల పలు జాగ్రత్తలు తెలుపుతూ ముఖ్యంగా ఎండాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను డాక్టర్లు సూచించారు.ఈ కార్యక్రమంలో కుషాయిగూడ సబ్ ఇన్స్పెక్టర్ రాములు, చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ అధ్యక్షులు ఎంపల్లి పద్మారెడ్డి, నాయకులు కాసం మహిపాల్ రెడ్డి,బొజ్జ రాఘవరెడ్డి, ప్రొఫెసర్ డాక్టర్ కుమారస్వామి,ఎస్.ఏ.రహీం, కొండూరి మురళి పంతులు,ఏనుగు సీతారాంరెడ్డి,గగన్ కుమార్,గంప కృష్ణ,మొగిలి రాఘవరెడ్డి,జెవివి రాష్ట్ర కోశాధికారి పిట్ల నాగరాజు,వివిధ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శిలు పటేల్ నరసింహ,డి.కిరణ్ కుమార్, బెలిదే అశోక్,గుమ్మడి హరిప్రసాద్,వి.రామచంద్రమూర్తి, యాట రాజు,జి.రోజా రాణి,ఎం.ముఖేష్ గౌడ్,గంగి కృష్ణ,జి. ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# అప్పుడు లేని తపన ఇప్పుడెందుకు?: జగ్గారెడ్డి



హైదరాబాద్: ఎస్ఎల్‌బీసీ సొరంగంలో చిక్కుకున్న 8 మందిని కాపాడేందుకు ప్రభుత్వం అన్ని రకాల ప్రయత్నాలు చేస్తోందని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. ఇవాళ సీఎం రేవంత్, మంత్రులు కూడా ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. ప్రమాదం జరిగిన వెంటనే ప్రధాని మోదీ.. సీఎంతో ఫోన్‌లో మాట్లాడారు. కేంద్రం కూడా బృందాలు పంపి సహకరిస్తుంది. ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం సక్సెస్ కావాలని కోరుకుంటున్నాం. రిస్క్ అని తెలిసి కూడా అధికారులు సహాయక చర్యలు ముమ్మరం చేస్తున్నారు" అని జగ్గారెడ్డి అన్నారు. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు ద్వారా నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్య శాశ్వతంగా పోవాలని మంచి నీళ్లు ఇచ్చేందుకు దీనిని వైఎస్ చేపట్టారు. ఫ్లోరైడ్‌తో నల్గొండలో ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని వైఎస్ గుర్తించి.. శ్రీశైలం నీళ్ళు నల్గొండ ప్రజలకు ఇవ్వాలని భావించారు. రూ.1925 కోట్లతో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు శంకుస్థాపన చేయడం జరిగింది. పదేళ్ల కేసీఆర్ పాలనలో ఎస్ఎల్‌బీసీ పూర్తి కావాల్సి ఉండే.. కానీ కాలేదు. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పూర్తి చేయాలని మంచి ఉద్దేశంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిధులు కేటాయించింది. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే నల్గొండలో 4 నుంచి 5 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చే అవకాశం ఉంటుంది. ఈ ఘటనను ప్రతిపక్షాలు రాజకీయం చేయాల్సిన అవసరం లేదు. కనీస అవగాహన ఉండాలి. ప్రభుత్వం తన బాధ్యత నిర్వర్తిస్తుంది." అని జగ్గారెడ్డి తెలిపారు. "హరీష్‌రావు ఆర్థిక మంత్రిగా.. ఇరిగేషన్ మంత్రిగా ఉండి ఎందుకు పూర్తి చేయలేదు? అప్పుడు లేని తపన ఇప్పుడు ఎందుకు?. హరీష్‌రావు మొసలి కన్నీరు కారుస్తున్నారు. కొండగట్టు బస్సు ప్రమాదం జరిగితే.. అప్పటి సీఎం కేసీఆర్ ఎందుకు వెళ్లలేదు. హరీష్‌రావు గొంతు అప్పుడు ఎందుకు ప్రశ్నించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం జవాబుదారీ ప్రభుత్వం. బీఆర్ఎస్ ప్రభుత్వానికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి చాలా వ్యత్యాసం ఉంది. బీజేపీ క్రమశిక్షణ లేని పార్టీ. కిషన్ రెడ్డి బీసీలను అణచివేస్తుందని ఎమ్మెల్యే రాజసింగ్ అన్నారు" అని జగ్గారెడ్డి గుర్తు చేశారు.

# మేనల్లుడికి మరోసారి మాయావతి షాక్

ఢిల్లీ : బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) అధినేత్రి మాయవతి కీలక నిర్ణయం తీసుకున్నారు. తన మేనల్లుడు ఆకాష్ ఆనంద్‌కు మరోసారి ఝలక్‌కు ఇచ్చారు. తాజాగా, ఆకాశ్ ఆనంద్‌ను పార్టీ జాతీయ సమన్వయకర్తతో పాటు అన్నీ పదవుల నుంచి తొలగించారు. గతేడాది ఆకాష్ ఆనంద్‌కు ఇదే పదవిలో కొనసాగుతుండగా.. తొలగిస్తూ మాయావతి అన్యూహ్యా నిర్ణయం తీసుకున్నారు. ఆ తర్వాత తిరిగి నియమించారు. ఈ క్రమంలో తాజాగా మరోసారి బాధ్యతల నుంచి ఆకాష్ నుంచి పార్టీ పదవుల నుంచి తొలగించారు మాయావతి. ఆకాష్ స్థానంలో ఆయన తండ్రి ఆనంద్ కుమార్, సీనియర్ నాయకుడు రామ్‌జీ గౌతమ్‌లను జాతీయ సమన్వయకర్తలుగా నియమించారు. 2019 లోక్‌సభ ఎన్నికలకు ముందు ఆకాష్ ఆనంద్ రాజకీయ అరంగేట్రం చేశారు. సోషల్ మీడియా ప్రచారంలో కీలక పాత్ర పోషించిన ఆయన, 2023 చివర్లో పార్టీ జాతీయ సమన్వయకర్తతో నియమితులయ్యారు. అయితే, లోక్‌సభ ఎన్నికలకు ముందు మాయావతి అతనిని పార్టీలోని పదవుల నుంచి తొలగించింది. రాజకీయాల్లో ఆకాష్ మరింత పరిణితి పొందాల్సిన అవసరం ఉందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. తర్వాత జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బీఎస్పీ సున్నా స్థానాలకే పరిమితమైంది. ఆ తర్వాత జూన్ 2024లో ఆకాష్ ఆనంద్‌ను తిరిగి పార్టీకి తీసుకున్నారు. పలు పార్టీ పదవుల్ని కట్టబెట్టారు. మళ్లీ ఏమైందో ఏమో ఆ మేనల్లుడిని అన్నీ పార్టీ పదవుల నుంచి తొలగిస్తూ నిర్ణయం తీసుకోవడం చర్చాంశనీయంగా మారింది.



# ఎస్ఎల్బీసీ దగ్గరకు వెళ్లేందుకు సీఎంకు టైం లేదు'



హైదరాబాద్: ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదం జరిగి ఇన్ని రోజులైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అక్కడకు వెళ్లే టైం లేదని విమర్శించారు బీజేపీ ఎంపీ రఘునందన్ రావు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మాట్లాడిన రఘునందన్ రావు.. గత ఎనిమిది రోజులుగా సీఎం రేవంత్.. ఎస్-ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాద స్థలిని సందర్శించే తీరిక లేదన్నారు. తెలంగాణలో పాలన పడకేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలన చేతకాక ప్రతిపక్షాలపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. 'రాహుల్ గాంధీ అపాయింట్మెంట్ లేకుండా రేవంత్ ఢిల్లీ వెళ్లి వచ్చారు.. రేవంత్ ఒకవేళ కలిస్తే ఒక్క ఫోటో కూడా ఎందుకు విడుదల చేయలేదు. పేరుకే పీసీసీ అధ్యక్ష పదవి బీసీకి ఇచ్చారు. సీఎం పదవి బీసీలకు ఇవ్వాలని అధిష్టానానికి లేఖ రాయాలని పీసీసీ చీఫ్ గా ఉన్న మహేస్ కుమార్ గౌడ్ కు సూచిస్తున్నా. జీహెచ్ఎంసీలో ఒక అధికారికి ఐదేళ్లుగా డిప్యూటేషన్ మీద పని చేస్తున్నారు. ఇక మున్సిపల్ పాలనపై సీఎం రేవంత్ కు పట్టులేదు. మమునూరు ఎయిర్ పోర్ట్ గురించి మాట్లాడే హక్కు కాంగ్రెస్ కు లేదు. గద్వాల ఎమ్మెల్యే పోలీస్ స్టేషన్ లో తన ఫోటో కాంగ్రెస్ ఫ్లెక్సీలో వేస్తున్నారని ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి వచ్చిన ఎమ్మెల్యేలు తిరిగి వెళ్లేందుకు సిద్ధం అవుతున్నారు. కిషన్ రెడ్డి సౌమ్యుడు.. ఆయన గురించి మాట్లాడే హక్కు రేవంత్ కు లేదు. ఆరు మంత్రి పదవులు భర్తీ చేసుకోలేని పరిస్థితి రేవంత్‌ది 'త్రిభాషా సిద్ధాంతానికి పునాదులు వేసింది కాంగ్రెస్. కాంగ్రెస్ సిద్ధాంతానికి వ్యతిరేకంగా రేవంత్ మాట్లాడుతున్నారు. తెలంగాణలో ఉర్దూ భాష ఎందుకు రాస్తున్నారు. 90 శాతం జనాలకు ఉర్దూ రాకపోయినా ఎందుకు బోర్డులపై రాస్తున్నారు. ఎవరికి భయపడి ఉర్దూ భాష రాస్తున్నారు. అసెంబ్లీలో అక్బరుద్దీన్ అనుమతి తీసుకొని రేవంత్ తెలుగులో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నేతలు పార్లమెంట్ లో ఏ భాషలో మాట్లాడతారు. వ్యక్తిగత విమర్శలపై మేం మాట్లాడగలం . సిద్ధాంతం మీద, ప్రజా సమస్యలపై చర్చకు సిద్దం. వేదిక, సమయం చెప్పాలని సీఎం రేవంత్ కు సవాల్ విసురుతున్నా. కేటీఆర్ మీద ఏసీబీ కేసు పెట్టింది.. ఇక్కడ కేంద్రానికి ఏం సంబంధం.. రేవంత్ ను ఏసీబీ అరెస్ట్ చేసిన విషయం మరిచిపోయినట్లున్నారు. కేసీఆర్ ను అరెస్ట్ చేయడానికి రేవంత్ భయపడుతున్నారు' అంటూ రఘునందన్ రావు మండిపడ్డారు.

# శాశ్వత శాంతిని పునరుద్ధరించండి

గోవింద్ మోహన్, ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్, ఆర్మీ డిప్యూటీ చీఫ్, తూర్పు కమాండ్ ఆర్మీ కమాండర్, బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీఎస్ఎఫ్), సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్‌పీఎఫ్), అస్సాం రైఫిల్స్ డైరెక్టర్ జనరల్స్, మణిపూర్ భద్రతా సలహాదారు సహా పలువురు ఉన్నతస్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో మణిపూర్‌లో శాశ్వత శాంతిని పునరుద్ధరించడానికి అవసరమైన పూర్తి సహాయాన్ని అందించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అమిత్ షా పేర్కొన్నారు. అంతేగాక దోపిడీకి సంబంధించిన అన్ని కేసులలో కఠినమైన చర్యలు తీసుకోవడం కొనసాగించాలని... మణిపూర్ అంతర్జాతీయ సరిహద్దు వెంబడి ఏర్పాటు చేసిన ఎంట్రీ పాయింట్లకు ఇరువైపులా కంచె వేయడం వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కేంద్ర హోంమంత్రి సూచించారు. మణిపూర్‌ను మాదకద్రవ్య రహితంగా మార్చేందుకు, మాదకద్రవ్య వ్యాపారంలో పాల్గొన్న మొత్తం నెట్‌వర్క్‌ను నిర్మూలించాలని ఆదేశించారు.

# నేడు ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు

అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో ప్రారంభం కానుంది. దీనికోసం మొత్తం 35 టేబుళ్లు వినియోగించనున్నారు. ఇందులో 21 పట్టభద్రుల ఓట్ల కోసం, 14 టేబుళ్లు ఉపాధ్యాయుల ఓట్లు కోసం కేటాయించారు. ఒక్కో టేబుల్ వద్ద నలుగురు సిబ్బంది విధులు నిర్వర్తించనుండగా, ఇందులో ఒక మైక్రో అబ్జర్వర్, ఒక సూపర్‌వైజర్, ఇద్దరు లెక్కింపు అసిస్టెంట్లు ఉన్నారు. వీరందరికీ శనివారం అధికారులు శిక్షణ ఇచ్చారు. లెక్కింపు కోసం మొత్తం 800 మంది సిబ్బందిని వినియోగించనున్నారు. ఇందులో 20 శాతం రిజర్వ్ సిబ్బందిని నియమించారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఎన్నికల అధికారులు మాక్ కౌంటింగ్ చేపట్టారు. ఈ మాక్ కౌంటింగ్‌లో కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ కౌంటింగ్ సూపర్‌వైజర్లు, సిబ్బందికి ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు విధానం, నిబంధనలు, మార్గదర్శకాలను వివరించారు. గ్రాడ్యుయేట్ నియోజకవర్గంలో 3.55 లక్షల ఓట్లు, టీచర్ నియోజకవర్గంలో 27,088 ఓట్లు ఉన్నాయి. ఈ క్రమంలో టీచర్ల లెక్కింపు సాయంత్రానికి వెలువడే అవకాశాలు ఉండగా.. గ్రాడ్యుయేట్ మాత్రం మరునాటికి పూర్తయ్యే అవకాశాలున్నాయని అంచనా వేస్తున్నారు. గ్రాడ్యుయేట్ స్థానంలో 56 మంది అభ్యర్థులు పోటీ పడుతుండగా, టీచర్ ఎమ్మెల్సీ బరిలో 15 మంది తలపడుతున్నారు. వరంగల్-ఖమ్మం-నల్లగొండ టీచర్ ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపునకు నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్జాలబావి సమీపంలోని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ గోదాములో అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. 19 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా, 24,139 మంది ఓట్లు పోలయ్యాయి.

### నేటి నుంచి ఎమ్మెల్సీ నామినేషన్ల స్వీకరణ

### ఎమ్మెల్యే కోటాలో ఐదు స్థానాలకు ఏర్పాట్లు చేసిన అసెంబ్లీ వర్గాలు

సాక్షి, హైదరాబాద్: ఎమ్మెల్యే కోటాలో ఐదు ఎమ్మె ల్సీ స్థానాలకు నేటి నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. గత నెల 24వ తేదీన కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం సోమవా రం నోటిఫికేషన్ జారీ కానుంది. ఈ నోటిఫికేషన్ ప్రకారం ఈనెల 10వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. దీనికోసం అసెంబ్లీ వర్గాలు అన్ని ఏర్పాట్లు చేశాయి. ఈనెల 11వ తేదీన నామినేషన్ల పరిశీలన ఉంటుంది. 13వ తేదీ వరకు ఉపసంహరణకు అవకాశముంటుంది. పోలింగ్ ఈనెల 20వ తేదీన ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరుగుతుంది. వెంటనే కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఎమ్మెల్సీలుగా ఉన్న సత్యవతి రాథోడ్, మహమూద్ అలీ, శేరి సుభాశ్‌రెడ్డి, ఎగ్గె మల్లేశం, మీర్జా రియాజుల్ హసన్‌ల పదవీకాలం మార్చినెలాఖరుతో ముగియనుంది. శాసనసభలో పార్టీల బలాబలాల ప్రకారం మూడు స్థానాలు కాంగ్రెస్ పార్టీకి, ఒకటి బీఆర్ఎస్‌కు దక్కనున్నాయి. మరో స్థానం ఎవరికి వస్తుందన్న దాని పై స్పష్టత లేదు. అయితే, కాంగ్రెస్ నాలుగు ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థులను నిలపాలని యోచిస్తోంది. ఈ నాలుగింటిలో ఒకటి తమకివ్వాలని ఎంఐఎం అడుగుతోంది. ఈ నేపథ్యంలో త్వరలోనే కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకోనుంది. ఇక, బీఆర్ఎస్ నుంచి ఎవరిని బరిలో నిలపాలన్న దానిపై ఆ పార్టీ వర్గాలు ఇంకా కసరత్తు చేస్తున్నాయి.



## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

కాప్రా,వార్త మిర్రర్,మార్చ్ 2:కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పటేల్ నరసింహ యాదవ్, దొమ్మాటి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపులో 105 మంది పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు.ఉచిత మెడికల్ క్యాంపులో ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి,ఏఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు,సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి,స్థానిక నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి,కాసం మహిపాల్ రెడ్డి,బొజ్జ రాఘవరెడ్డి లు పాల్గొని ప్రారంభించారు.సిసిఎస్ ప్రతినిధి,కాప్రా ప్రెస్ క్లబ్ సలహాదారులు ఏంపల్లి పద్మా రెడ్డి,మురళీధర్ పంతులు,రహీం,సీతారాం రెడ్డి,గగన్ కుమార్,కుమారస్వామి గంప కృష్ణ క్యాంపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.ముఖ్యంగా వారి వారి అమూల్యమైన సేవలను అందించిన యశోద హాస్పిటల్ డాక్టర్లు,సిబ్బంది,డాక్టర్ ఆర్యాస్ డెంటల్ క్లినిక్ యాజమాన్యం,డాక్టర్లు,సిబ్బందికి ప్రెస్ క్లబ్ ప్రతినిధులు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.



## రాష్ట్రంలోని రజకులను ఎస్సీలో చేర్చాలని నిజాంపేట్ మండల రజకులు తీర్మానం ? గోపి రజక

### - ఎకర భూమి కేటాయించి అధునాతన ధోభీఘాట్ నిర్మించాలి - సి.పండరి

సంగారెడ్డి,మార్చి 02(వార్త మిర్రర్ నెట్వర్క్ ఇంచార్జ్ ఉప్పల వెంకటేష్):

సాధించుకున్న తెలంగాణలో రజకులు ఎన్నో కలలుకన్న ఎస్సీ రిజర్వేషన్ ను అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి గత ప్రభుత్వం పంపుతుందని రజక కులస్తుల ఆశలు అడియాశలు అయ్యాయని ఆనాడు సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడిన ఎస్సీ రిజర్వేషన్ అంశంపై స్పందించి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని గోపి రజక కోరారు.సంగారెడ్డి జిల్లా నిజాంపేట్ మండల కేంద్రంలో రజక భవనంలో అధ్యక్షులు సాయి ,నారాయణఖేడ్ నియోజకవర్గ అధ్యక్షులు మాణయ్య అధ్యక్షతన ఆదివారం ఏర్పాటు చేసిన మండల స్థాయి సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి మండలంలోని రజక కులస్తులు ఎస్సీ రిజర్వేషన్ అంశంపై సమావేశం ఏర్పాటు చేసి తీర్మానం చేసి తీర్మాన పత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి పంపాలని కోరారు. జిల్లా ఉపాధ్యక్షులు సి.పండరి మాట్లాడుతూ నిజాంపేట్ మండలం కొత్తగా ఏర్పడినందున అధునాతన ధోభీఘాట్ కోసం ఒక ఎకరా భూమి కేటాయించి సంక్షేమం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ డివిజన్ అధ్యక్షులు సి.లక్ష్మణ్ , సాయిలు, దుర్గయ్య, సుమన్, సాయిలు,తేజయ్య, సాయిలు,నర్సిములు, రాములు, పిరయ్య, సోమయ్య ,రమేష్, దుర్గవ్వ, ఎల్లవ్వ, దుర్గవ్వ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎంపీ డా,బూర నర్సయ్య గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)



భువనగిరి పట్టణ కేంద్రంలో ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో మాజీ ఎంపీ బిజెపి సీనియర్ నాయకులు బూర నర్సయ్య గౌడ్ జన్మదిన వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేయించి. శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బిజెపి సీనియర్ నాయకులు బోడ వెంకటరమణ గౌడ్, కుంట్లూరు వెంకటేష్ గౌడ్, రాజు గౌడ్, బాబు గౌడ్, ప్రదీప్, శ్రీహరి తదితరులు పాల్గొని ఈ సందర్భంగా డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ఆధ్వర్యంలో గౌడ సామాజిక వర్గ సమస్యలను, గీతా కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేలా కృషి చేస్తామన్నారు. భారతీయ జనతా పార్టీని బలోపేతం చేస్తామని, రాబోయే స్థానిక ఎన్నికల్లో గ్రామ గ్రామాన బిజెపి జెండా ఎగురవేస్తామని తెలిపారు



## లాలాపేట్ ప్రధాన రోడ్డుపై హలీమ్ సెంటర్ ను ప్రారంభించిన తీగుళ్ల రామేశ్వర్ గౌడ్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 2.. లాలాపేట్ అంబేద్కర్ విగ్రహం సమీపంలో రంజాన్ సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన హాలీం సెంటర్ ను మాజీ మంత్రి, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ తనయుడు తీగుళ్ల రామేశ్వర్ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు సునీల్ ముదిరాజ్, నాగేశ్వర్‌గౌడ్, వేణుగోపాల్‌రెడ్డి,చింతల కృష్ణస్వామి, హనుమత్ యాదవ్, రాజనర్సింహ, జునియాద్, స్మితగౌడ్, విజయ, విద్యా, లత, లక్ష్మి, రాజేష్ వంజరి వెంకటేష్, గౌస్, అహ్మద్ పాల్గొన్నారు.

# ఎల్బీనగర్ లో ఘనంగా రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలు

### టి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాద పూర్వకంగా కలిసి వారి ఆశీస్సులు తీసుకున్న జక్కిడి శివ చరణ్ రెడ్డి

ఎల్బీనగర్ ,2 మార్చి : తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలను రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, శివ చరణ్ రెడ్డి అభిమానులు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరిపారు. ఎల్బీనగర్ సెంట్రల్ బ్యాంక్ కాలనీలోని జక్కిడి శివ చరణ్ రెడ్డి నివాసం వద్దకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి వచ్చి భారీ గజమాల సత్కరించడం తోపాటు భారీ కేకులను శివచరణ్ రెడ్డితో కట్ చేయించి కార్యకర్తలకు పంచిపెట్టారు. తన జన్మదినాన్ని పురస్కరించుకొని టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ను కలసి శాలువాతో ఘనంగా సత్కరించి శివ చరణ్ రెడ్డి మహేష్ కుమార్ గౌడ్ ఆశీస్సులను తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎల్బీనగర్ పరిసర ప్రాంతాలు శివ చరణ్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా కోలహాలంగా మారాయి. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు హోదాలో మొదటి సారిగా తన పుట్టినరోజు వేడుకలను జరుపు కోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. యూత్



కాంగ్రెస్ ని రాష్ట్ర వ్యాప్తంగా మరింత బలోపేతం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమం, అభివృద్ధి పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లడానికి శక్తి వంచన లేకుండా పని చేస్తానని శివచరణ్ రెడ్డి తెలిపారు.




## సికింద్రాబాద్ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాల పంపిణీ

సికింద్రాబాద్,వార్త మిర్రర్ మార్చి 2..సికింద్రాబాద్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు లింగిశెట్టి హనుమంతరావు ఆధ్వర్యంలో ఉచిత నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాచిగూడ మున్నూరు కాపు మహాసభ అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వరరావు, మహాసభ మాజీ అధ్యక్షుడు చంద్రమోహన్, మణి కొండ రమేష్ హాజరయ్యారు. లింగిశెట్టి హనుమంతరావు మాట్లాడుతూ సికింద్రాబాద్ లో పేద మున్నూరు కాపు విద్యార్థులకు దృష్టిలో పెట్టుకొని ఉచిత నోటు పుస్తకాల చేయాలని నిర్ణయించుకోవడం జరిగిందితెలిపారు.నోట్ పుస్తకాల పంపిన అనంతరం భోజన వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ ఉచిత నోటు పుస్తకాల పంపిణీ కోసం సంఘం కమిటీ, సంఘం నాయకులు ఆర్థిక సాయం అందజేశారని తెలిపారు. మున్నూరు కాపు పేద విద్యా ర్థుల కోసం సికింద్రాబాద్ మున్నూరు కాపు సంఘం ఎప్పుడు ముందుంటుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్యక్రమంలో చీరాల శ్రీనివాస్,సతేందర్, ఘర్ష మోహన్, సిరిగిరి పవన్, మాడ ప్రమోద్, బిల్లా కంటి రవికాంత్, కొవ్వూరు వేణుగోపాల్, శతందర్, ఆర్కపల్లి హరికృష్ణ, కమిటీ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.



## నాయకులు... కార్యకర్తల మధ్య ఘనంగా నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి జన్మదిన వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చి 2... గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా డిప్యూటీ మేయర్ నివాసంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తార్నాక డివిజన్, సికింద్రాబాద్ నియోజకవర్గ, అలాగే హైదరాబాద్ కు చెందిన కాంగ్రెస్ నాయకులు, అభిమానులు హాజరై, ఆమెకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా స్పందించిన డిప్యూటీ మేయర్ తమ పుట్టినరోజు వేడుకలను ప్రత్యేకంగా జరుపుకున్న అభిమానులు, నాయకులు అందించిన ప్రేమకు కృతజ్ఞతలు తెలిపారు. భక్తి శ్రద్ధలతో భారీ కేకులు, సన్మానాలు ఏర్పాటు చేసిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే, అందరితో కలిసి పుట్టినరోజు వేడుకలను జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు.



## అభ్యసన ద్వారానే ఆయుధం అనే జ్ఞానం, శక్తిని సంపాదిస్తారు

### ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి- డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్మీడియట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సమీపిస్తుండడంతో విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి ఆందోళన పెరగడం సహజమే. అయితే ఆ ఒత్తిడిని ఆందోళనకు ప్రధాన కారణం అభ్యసన సరిగ్గా చేయకపోవడమే అని అన్నారు. డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఒక సైనికుడికి ఆయుధం ఎంత అవసరమో.. ప్రతి విద్యార్థికి పరీక్షల సమయంలో అభ్యసన అనేది అంత అవసరం అని అన్నారు. అభ్యాసన ద్వారానే ఆయుధం అనే జ్ఞానం, శక్తిని సంపాదిస్తారు. అభ్యాసన ద్వారానే మానసిక దృఢత్వం, ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు తద్వారానే విజయం సునాయాసమవుతుందన్నారు. పరీక్ష సమయంలో ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి అందుకు తగ్గట్టుగానే తన ఆలోచన తన ప్రతిభ ఉండాలి చదివింది చదవాల్సింది మాత్రమే గుర్తుకు రావాలి. అర్థం కాని అంశాలను గురువులతో లేదా తన తోటి మిత్రులతో అడిగి తెలుసుకొని అర్థమయ్యేంత వరకు పట్టు వదలని విక్రమార్కుడిలా తన ముందున్న లక్ష్యంతో ముందుకు సాగాలిఅని అన్నారు



## మాదిగ అమరవీరులకు ఘన నివాళులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మార్చ్ 2.. ఎస్సీ వర్గీకరణ కోసం అసువులు బాసిన మాదిగ అమరవీరుల దినత్సవం సందర్భంగా వారికి ఎమ్మార్పీఎస్ నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. వర్గీకర ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమరవీరుల హైదరాబాద్ మోజం జాయి మార్కెట్లో మాదిగ అమరవీరుల స్థూపం వద్ద నివాళి అరిపించారు. ఈ కార్యక్రమానికి నాయకులు గీత దయాకర్ మాదిగ, అనసూయమ్మ మాదిగ, కుమర్ శను మాదిగ, మల్లరపు ప్రభాకర్ మాదిగ , మల్లేష్ మాదిగ , రవి మాదిగ, శివ మాదిగ ,మహేష్ మాదిగ పాల్గొన్నారు.



## మైనార్టీ ఆశ్రమ పాఠశాలలో రంజాన్ ఉపవాసముండే విద్యార్థులకు సహర్ , ఇఫ్తార్ ఏర్పాట్లు

మిర్యాలగూడ మార్చి 2:- (వార్త మిర్రర్) రాష్ట్ర మైనారిటీ ఆశ్రమ పాఠశాలల ఆధ్వర్యంలో ప్రచురించిన రంజాన్ మాసం ఉపవాసాల కాలమానిని పట్టణంలోని మస్జిద్ సరాయే మీరాలంలో ముసల్లియాన్, జర్నలిస్టులు ఆవిష్కరించారు. కాలమానినిలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, పాఠశాలల చైర్మన్ ఫహీం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ మైనారిటీ ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ అరుణ మాట్లాడుతూ పాఠశాలలో ఉపవాసం ఉండే విద్యార్థినిల కోసం సహర్, ఇఫ్తార్ ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. పాఠశాలలో విద్యార్థినిలలో సుమారు 160 మంది ఉపవాసం ఉన్నారని తెలిపారు. మెను ప్రకారం భోజనం ఏర్పాటు చేశామని ఆమె తెలిపారు. వార్షిక పరీక్షలు ఉన్న విద్యార్థులు ఉపవాసం ఉండటం లేదన్నారు. కాలమానిని ఆవిష్కరించిన వారిలో జర్నలిస్టులు, ముసల్లియాన్ ఖాజా హామీదుద్దిన్, ఎండీ.అస్లం, ఎంఎ. సమీఖాద్రీ, ఎండి.ముజీబ్, ఎంఎ.ఖాదర్, ఎండీ.జహంగీర్, ఎండి.అరిఫ్, ఎండి.మౌలానా, ఎండి. మొయిజ్ లున్నారు.





## రంజాన్ మాస ఉపవాస ప్రారంభ నమాజులో పాల్గొన్న ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ, మార్చి 2:-( వార్త మిర్రర్) పవిత్ర రంజాన్ మాస ఉపవాసాలు ప్రారంభం సందర్భంగా ఆదివారం ఉదయం 5:30 గంటలకు మిర్యాలగూడ పట్టణంలోని సీతారాంపురంలోని మస్జిద్ అరాఫత్ (చిన్న మస్జీద్) శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ముస్లింలతో కలసి ప్రత్యేక నమాజ్ లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర గ్రంథం ఖురాన్ అవతరించిన పవిత్ర రంజాన్ మాసంలో ప్రతీ రోజూ అల్లానీ స్మరించుకుంటూ కఠిన ఉపవాసాలు చేస్తూ తమ పాపాలను శుద్ధి చేసుకునే గొప్ప అవకాశమే పవిత్ర రంజాన్ ఉపవాసాలను భక్తి శ్రద్ధలతో విజయవంతంగా పూర్తి చేసుకోవాలన్నారు. ప్రతీ ఒక్క ముస్లిం అల్లా ఆశీస్సులతో వారు చూపించే సామాజిక బాటలో నడుచుకుంటూ మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



## పేదింటి ఆడబిడ్డలకు అండగా రాధాకృష్ణ ట్రస్ట్

### - మాజీ జెడ్పిటిసి దశరద్ నాయక్

కల్వకుర్తి కడ్తాల్ మార్చ్ 2 వార్త మిర్రర్ ప్రతినిధి:-కడ్తాల్ మండలంలోని పేదింటి ఆడబిడ్డలకు జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ భరోసానిస్తుంది. పేదింటి వివాహాలకు సొంతం మేనమామలు తోడుంటారో లేదో తెలియదు కానీ రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ అధినేత జర్పుల దశరథ్ నాయక్ మాత్రం మేనమామ లోటును భర్తీ చేస్తున్నారు. మండలంలో పెదింటి ఆడబిడ్డల వివాహం అయితే రూ " 21000 రూపాయల నగదు తో పాటు ఒక పట్టు చీరను మేనమామ కట్నం కింద కానుకగా ఇస్తున్నారు. ఆదివారం కడ్తాల్ గ్రామానికి చెందిన దేరంగుల ఎల్లమ్మ పాండు దంపతుల కూతురు మహేశ్వరి వివాహానికి హాజరై రూ "21000 నగదు తో పాటు పట్టుచీరను అందించగా కడ్తాల్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ రూ "5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ మాజీ ఉపసర్పంచ్ శారద పాండు మాజీ డైరెక్టర్ లయక్ ఆలీ మాజీ వార్డు సభ్యులు లక్ష్మణ్ నాయకులు యాదయ్య వెంకటేష్ పాండు రాజు జగన్ జంగయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.




### ఆరోగ్యమే మనిషికి నిజమైన ఐశ్వర్యం

### ఉమ్మడి జిల్లా స్థాయి యోగాసన పోటీలో విజేతలకు బహుమతులు

మిర్యాలగూడ, మార్చ్ 2:-( వార్త మిర్రర్) తెలంగాణ యోగ ప్రచార సమితి ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి యోగాసన పోటీలు సూర్యాపేట బ్రహ్మణ మండపం లో ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో మిర్యాలగూడ యోగా క్లబ్ సాధకులు గుడిపాటి కోటయ్య, కంచర్ల శ్రీనివాసరెడ్డి, బీరవెల్లి సతీష్ రెడ్డి, యన్. దుర్గాప్రసాద్, ఎం అంజిరెడ్డి లు ప్రథమ, ద్వితీయ ,తృతీయ బహుమతులు పొందారు. బహుమతులు పొందిన యోగసాధకులను గురూజీలు అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా యోగా క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు చీదళ్ల వెంకటేశ్వర్లు, కోలా సైదులు గురూజీలు మాట్లాడుతూ నిత్యం యోగా సాధన చేయడం వల్ల ఆరోగ్యం లభిస్తుందని, ఆరోగ్యమే ఈరోజు మనిషికి నిజమైన ఐశ్వర్యమని ప్రతి ఒక్కరూ యోగా సాధన చేయాలని ఈ యోగాను అంతర్జాతీయ స్థాయిలో నిలుపుతూ అందరికీ మిర్యాలగూడ క్లబ్ ఆదర్శంగా ఉండే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యోగా సాధకులు పైడిమర్రి సురేష్, కర్నాటి శేఖర్, ఆలంపల్లి శ్రీనివాస్, బొగ్గరపు శ్రీనివాస్, దోమలపల్లి నాగయ్య, పోలిశెట్టి లక్ష్మయ్య, రాచయ్య, శంకర్, స్వాతి తదితరులు పాల్గొన్నారు

### నాణ్యమైన విద్య అందించడమే మా లక్ష్యం

### ప్రెసిడెన్సీ గ్రూప్ ఆఫ్ చైర్పర్సన్ విద్యా వేత్త జయ లక్ష్మి



భువనగిరి,మార్చి 02(వార్త మిర్రర్ నెట్వర్క్ ఇంచార్జ్ ఉప్పల వెంకటేష్):ప్రెసిడెన్సి గ్రూప్ ఆఫ్ చైర్పర్సన్ ప్రముఖ విద్యా వేత్త తీగల జయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థులకు ఎక్సలెన్సి అవార్డు కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు విద్యార్థి తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తూ పాటు సాంస్కృతిక కళా వివిధ రంగాల్లో వైపు విద్యార్థులను ప్రోత్సహిస్తూ తనదైన శైలిలో విద్యార్థులను తీర్చిదిద్దడమే మా పాఠశాల సంకల్పమని తెలిపారు. మార్చి లో జరగబోయే పదవ తరగతి పరీక్షల్లో రాష్ట్రంలో జిల్లాలో ప్రథమ స్థానం ఉంచేందుకు ప్రణాళిక బద్ధమైన కార్యాచరణను చేస్తున్నమని తెలిపారు. విద్యార్థులు ఇష్టపడి చదవాలి తప్ప కష్టపడి ఒత్తిడితో చదవకూడదని తెలిపారు. భవిష్యత్తులో జిల్లాలో అన్ని రంగాల్లో ప్రథమ స్థానం ఉంచేందుకు తన వంతు కృషి చేస్తానని ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ అవెజ్, వివిధ పార్టీల నాయకులకు విద్యార్థుల తల్లిదండ్రులకు మా శ్రేయోభిలాషులకు మా అభిమానులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.



## వైభవంగా శ్రీ మల్లికార్జున స్వామి గొల్ల కేతమ్మ జాతర

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 2

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కట్కాపూర్, బీర్పూర్ మండలం రంగసాగర్ మధ్యల గల శ్రీ మల్లికార్జున స్వామి గొల్ల కేతమ్మ జాతర ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. ఆదివారం రోజున స్వామివారి లగ్గ%శీ% పట్నాలు, బోనాలు అన్నదానం జరిగాయి. మంగళవారం రోజు నాగవెల్లి పట్నం, అగ్ని గుండాలు ఉంటుందని యాదవ సంఘ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా టిఎన్జీవోస్ మెడికల్, హెల్త్ ఎంప్లాయిస్ సెంట్రల్ ఫోరం డైరీ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 2

జగిత్యాల జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అనుబంధం అయిన తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ సెంట్రల్ ఫోరం తరఫున టీఎన్జీవోస్ యొక్క డైరీ మరియు నూతన క్యాలెండర్ ను జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ ఆవిష్కరించారు. జగిత్యాల జిల్లా టిఎన్ న్యూస్ అధ్యక్షులు నాగేందర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, కార్యదర్శి, శాఖ ఉద్యోగులకు డైరీ, క్యాలెండర్ ను పంపిణీ చేయడం జరిగింది .ఈ సందర్భంగా డిహెచ్ఎంఓ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించినప్పుడే మన యొక్క ఉద్యోగ జీవితాలకు సార్థకత ఉంటుందని తెలిపారు. ఉద్యోగులు సమయపాలన పాటించి విధులు సక్రమంగా నిర్వర్తించవలెనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖలోని ప్రోగ్రామ్ ఆఫీసర్లు, డాక్టర్ ఎండి సంయుద్దీన్ మరియు డిప్యూటీ డిఎంహెచ్ఓ ఎం శ్రీనివాస్, ఎంహెచ్ఎన్ ప్రోగ్రాం ఆఫీసర్ జైపాల్ రెడ్డి, డాక్టర్ శ్రీనివాస్ ,ఎన్ సి డి ప్రోగ్రాం ఆఫీసర్ డా.అర్చన, జగిత్యాల జిల్లా టిఎన్జీవోస్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ ఫోరం జిల్లా



అధ్యక్షుడు ఎనుగంటి రాజేశం, కార్యదర్శి కుతుబుద్దీన్, డిపిఓ రవీందర్ ,ఏఎంఓ సత్య నారాయణ ,హెల్త్ ఎడ్యుకేటర్ భూమేశ్వర్, శంకర్, సూపర్వైజర్లు మురళీధర్, శ్రీనివాస్, మల్లేశం, మహేందర్, బొమ్మల్, వినయ్, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పంతంగి టోల్ ప్లాజా వద్ద భారీగా గంజాయి పట్టివేత.

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మార్చి 02 చౌటుప్పల్ మండలం పంతంగి టోల్ ప్లాజా వద్ద ఏసీపీ పటోళ్ల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం వాహనాలను తనిఖీ చేస్తున్న సందర్భంగా 51 ప్యాకెట్లలో 102 కిలోల గంజాయిని మారుతి స్విఫ్ట్ డిజైర్ కారులో అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టుకోవడం జరిగింది. పోలీసులు నిందితున్ని అదుపులోకి తీసుకున్నారు. దీనిపై పై ఏసీపీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో గంజాయి అక్రమ రవాణా వివరాలను వెల్లడించారు. మహారాష్ట్రలోని బీడు పట్టణానికి చెందిన నకుల్ కైలాస్ గైకావాడ్ గత ఐదు సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నం అటవీ ప్రాంతం నుండి కారులో గంజాయిని అక్రమంగా మహారాష్ట్రకు తరలించి అమ్మేవాడని, మొదట్లో ప్రమోద్, సచిన్ మన వ్యక్తులతో కలిసి వ్యాపారం చేసేవాడని, వారితో విభేదాలు రావడంతో ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సేటు అనే వ్యక్తితో కలిసి వ్యాపారం కొనసాగిస్తున్నాడని, అందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అల్లూరి సీతారాం జిల్లా నర్సీపట్నం గ్రామానికి చెందిన వీరబాబు ద్వారా గంజాయిని కొనుగోలు చేసి కారులో నెంబర్ ప్లేట్లు మారుస్తూ మహారాష్ట్రకు వెళ్లి అమ్మేవాడన్నారు. గంజాయి వ్యాపారంలో భాగంగా ఈనెల 1వ తేదీన ఆంధ్ర ప్రాంతంలోని అనకాపల్లి జిల్లా కన్నూరు గ్రామానికి వెల్లగా ముందుగా చేసుకున్న ఒప్పందం మేరకు వీరబాబు102 కిలోల గంజాయిని 51 ప్యాకెట్లుగా తయారుచేసి పెట్టగా వాటిని కైలాస్ గైకావాడ్ తన మారుతి షిఫ్ట్ డిజైర్ కారు డిక్కీలో పెట్టుకొని విజయవాడ, సూర్యాపేట, నార్కట్ పల్లి, చౌటుప్పల్, హైదరాబాద్, మహారాష్ట్రకు వెళుతుండగా చౌటుప్పల్ మండలంలోని పంతంగి టోల్ ప్లాజా వద్ద ముందుగా అందిన నమ్మదగిన సమాచారం మేరకు ఏసీబీ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇన్స్పెక్టర్ జి మన్మథ కుమార్, ఎస్సైలు కనుకటి యాదగిరి, ఎస్ కృష్ణ మల్, పోచంపల్లి ఎస్సై ఎల్ భాస్కర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, కానిస్టేబుల్



లు సందీప్, భరద్వాజ్, హెచ్ జి పాపయ్య తదితరులు కలిసి గంజాయిని అక్రమ రవాణా చేస్తున్న కారును పట్టుకొని నిందితుడు కైలాస్ గైకావాడ్ ను అదుపులోకి తీసుకోవడంతో పాటు గంజాయిని, కారును, నకిలీ నెంబర్ ప్లేట్లను, రెండు సెల్ ఫోన్ లను, రెండు వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లుగా డిసిపి రాజేష్ చంద్ర తెలిపారు..నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచడం జరిగిందని, సేటు, వీరబాబు లపై కేసులను నమోదు చేయడం జరిగిందని డిసిపి తెలిపారు. డ్రగ్స్ మహమ్మారి నియంత్రణ కోసం ప్రజలు తమ వంతు సహకారం అందించాలని కోరారు. కాగా కారులో అక్రమ రవాణా చేస్తున్న గంజాయిని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఏసీపీ, ఇన్స్పెక్టర్, ఎస్ఐలను, సిబ్బందిని డీసీపీ రాజేష్ చంద్ర అభినందించారు. ప్రోత్సాహకంగా వారికి నగదు పారితోషకాలను అందజేశారు.

# వృద్ధ ఆశ్రమంలో వృద్ధ మాతలకు అన్న ప్రసాదం

**వంకేశ్వరం అజేందర్ 5వ వర్ధంతి**

**వృద్ధ మాతలకు భోజనం తో పాటు పండ్లు పంపిణీ**

**వృద్ధాశ్రమంలో అజేందర్ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్న కుటుంబ సభ్యులు**






దేవరకొండ మార్చి 02 వార్త మిర్రర్ వంకేశ్వరం అజేందర్ నీ జ్ఞాపకాలు తమ నుండి దూరమై కానరాని లోకాలకు వెళ్ళి ఐదు సంవత్సరాలు పూర్తవడంతో ఆయన జ్ఞాపకాలను తల్లిదండ్రులు.... గుర్తు చేసుకుంటూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ ఆదివారం దేవరకొండ పట్టణంలోని మహాలక్ష్మి మహిళా వృద్ధాశ్రమంలోని వృద్ధామాతలకు ఒకరోజు మధ్యాహ్నం భోజనంతోపాటు పండ్లు అందించారు. చందంపేట మండలంలోని చిత్రియాల గ్రామానికి చెందిన వంకేశ్వరం అజేందర్ ఐదు సంవత్సరాల క్రిందట అకస్మాత్తుగా మరణించడంతో తల్లిదండ్రులు అక్క బావ అన్నాలు కోడళ్ళు అల్లుళ్ళు ఐదు సంవత్సరాలుగా ఆయన లేని లోటును మరువలేక ఎక్కి ఎక్కి ఏడ్చి.. ప్రతి సంవత్సరం ఇదే తరహాలో అజేందర్ జ్ఞాపకార్థం వర్ధంతి రోజు అన్నదానాలు వస్త్రధానాలు నిత్యవసర వస్తువులు అందిస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నట్లు తల్లిదండ్రులు తెలిపారు.

# బిగ్ టీవీ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్

కొండ మల్లేపల్లి మార్చి 02 వార్త మిర్రర్

బిగ్ టివి ఆధ్వర్యంలో హైదరాబాద్ మలక్ పే యశోద హాస్పిటల్ వారి సౌజన్యంతో పసునూరి యుగేందర్ రెడ్డి సహకారంతో ఆదివారం కొండమల్లేపల్లి లో మెగా మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. బిగ్ టీవీ మెగా మెడికల్ క్యాంపులో మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలకు చెందిన 202 మంది వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు. ఈ మెగా మెడికల్ క్యాంపులో 20 మందితో కూడిన వైద్య బృందం పాల్గొనగా రాండమ్ బ్లడ్ షుగర్, బ్లడ్ ప్రెషర్, ఈసీజీ, 2 డి ఏకో, బోన్ మినరల్ డెన్సిటీ, కంటి, దంత పరీక్షలు తోపాటు కార్డియాలజీ ఆర్థోపెడిక్ గైనకాలజిస్ట్ జనరల్ పీడియాట్రిషన్ విభాగాలకు సంబంధించిన ప్రముఖ వైద్యులచే ఉచిత పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఒక్కొక్కరికి ఐదు రోజులకు సరిపడా మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. 85 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా వారిలో 30 మందికి ఆపరేషన్ అవసరం ఉన్నందున క్యాంపులో వైద్యులు ఇచ్చిన ప్రిస్క్రిప్షన్ తో నెలరోజుల వ్యవధి లోపు వస్తే ఉచితంగా ఆపరేషన్ నిర్వహిస్తామని దిల్ షుక్ నగర్ కు చెందిన హాసన్ కంటి వైద్య సిబ్బంది పేర్కొన్నారు. గిరిజన ప్రాంతమైన దేవరకొండ నియోజకవర్గం పరిధిలో హైదరాబాద్ మలక్ పేట్ కు చెందిన కార్పొరేట్ హాస్పిటల్ యశోద హాస్పిటల్ వైద్య బృందం చే ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించడం, కార్పొరేట్ వైద్యాన్ని అందించడం పట్ల స్థానికులు బిగ్ టివి యాజమాన్యానికి, వైద్య బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలతో బిగ్ టీవీ ముందుకు సాగాలని,



ఇంకా పెద్ద ఎత్తున మెగా మెడికల్ క్యాంపులు చేపట్టి ప్రజలకు మరింత చేరువ కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సలహాదారులు పసునూరి యుగంధర్ రెడ్డి, బిగ్ టీవీ దేవరకొండ డివిజన్ రిపోర్టర్ కొమ్మినేని ఆంజనేయులు యాదవ్, మలక్ పేట్ యశోద హాస్పిటల్స్ సీనియర్ మేనేజర్ వాసు కిరణ్ రెడ్డి, క్యాంపు ఇంచార్జీ శ్రీధర్, వైద్య బృందం తో పాటు లింగం, సాయి, శ్రీను, మురళి తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

సంస్థాన్ నారాయణపూర్, మార్చి 02(వార్త మిర్రర్ నెట్వర్క్ ఇన్చార్జ్ ఉప్పల వెంకటేష్ ):యాదాద్రి భువనగిరి జిల్లాసంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన చెక్క యాదయ్య- పద్మ దంపతుల కుమారుడు శ్రీకాంత్ ముదిరాజ్, దుర్గం వెంకటేష్ - మంగమ్మ దంపతుల కుమార్తె మౌనిక ల వివాహము నారాయణపూర్ శ్రీ వెంకటేశ్వర గార్డెన్ ఫంక్షన్ హాల్లో నూతన దంపతులుశ్రీకాంత్ ముదిరాజ్- మౌనిక వారి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వట్టి కోటి శేఖర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, భూపని బలరాం, మాజీ ఉపసర్పంచ్ దుర్గం యాదయ్య, దుర్గం జంగయ్య, కడారి శంకరయ్య యాదవ్, గునిగంటి రాజు, చిలుకూరి శ్రీను, మారగొని శంకర్ గౌడ్, దుర్గం లింగస్వామి, ఉప్పరగొని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.





## ద్విచక్ర వాహనంపై విజయవంతంగా మహాకుంభమేళా యాత్ర

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 2 జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామానికి చెందిన పద్మశాలి సంఘం అధ్యక్షుడు శ్రీపురం శ్రీహరి, సిరిపురం ఆనంద్ ఇద్దరూ అల్లీపూర్ గ్రామం నుండి మొట్టమొదటిసారి ద్విచక్ర వాహనంపై వెళ్లి విజయవంతంగా గ్రామానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ శివమాల దీక్ష ఇరుముడి స్వీకరించి ఫిబ్రవరి 25 తేదీన ప్రయాగరాజ్ లోని మహా కుంభమేళ లో పుణ్య స్నానం ఆచరించి ఫిబ్రవరి 26వ తేదీన రాత్రి 11 గంటలకు వారణాసి కాశి లోని కాశీ విశ్వనాథుని దర్శించుకుని ఇరుముడి సమర్పించారు. తిరిగి ప్రయాణం ఫిబ్రవరి 27 తేదీన బయలుదేరి 28 తేదీన 2160 కిలోమీటర్లు ప్రయాణం విజయవంతం చేసుకుని రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామానికి చేరుకున్నారు.



## గ్రామీణ యువత ఉపాధి అవకాశాలు వినియోగించుకోవాలి

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 2

గ్రామీణ యువత ఉపాధి అవకాశాలు వినియోగించుకోవాలని మాజీ సర్పంచ్ డా.తురగ రాజారెడ్డి అన్నారు.. రాయికల్ పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో ఆదివారం హైదరాబాద్ కు ఎం ఎన్ సి కంపెనీ, ఏనుగు దయానంద రెడ్డి (వసంత టూల్స్ క్రాఫ్ట్ కంపెనీ) ఆధ్వర్యంలో నిరుద్యోగ మహిళలకు మెగా జాబ్ మేళా నిర్వహించారు .. పలు గ్రామాల నుంచి సుమారు 50 మంది మహిళ అభ్యర్థులు పాల్గొనగా ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక చేశారు.. ఎంపికైన వారికి వేతనంతో పాటు ఉచిత వసతి రవాణా ఉంటుందని ప్రతి నిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు యువంగ్ చెయిన్ (నిక్), వీరా, ముఖ్య అతిథి మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, నిర్వాహకులు, తుమ్మల సదాశివరెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ బాలే శేఖర్, నాయకులు గంద్ర అచ్యుతరావు, తోపారపు రవి, వీరబత్తిని శంకర్, ఎలిగేటి రామకృష్ణ, బాలే నిఖిల్, తదితరులు ఉన్నారు.

## కేవలం ఒక వర్గం మెప్పు కోసం పరీక్షా సమయాన్ని సైతం మార్చేసిన రేవంత్ సర్కార్ - శ్రీరాములు అందెల

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి..( ధనుంజయ్ నేత ) ..మార్చి : 2 ...



రంజాన్ మాసం వేళ కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల ముస్లిం ప్రభుత్వ ఉద్యోగులకు పని వేళల్లో వెసులుబాటు కల్పించిన విషయం తెలిసిందే కాగా ఆదివారం తెలంగాణ విద్యాశాఖ డైరెక్టర్ ప్రభుత్వ పాఠశాలలో ఈనెల 6వ తేదీ నుండి జరునున్న 10వ తరగతి ప్రీ ఫైనల్ పరీక్ష సమయాన్ని మారుస్తున్నట్లు ఉదయం నిర్వహించాల్సిన పరీక్షలు మధ్యాహ్నం 12:15 %జూఎ% గంటల నుండి 3:15 %జూఎ% గంటల వరకు నిర్వహిస్తామని ఉత్తర్వులు జారీ చేయడంపై బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీరాములు స్పందిస్తూ కేవలం ఒక వర్గం మెప్పుకోసం కాంగ్రెస్ ప్రభుత్వం పరీక్షా సమయాన్ని కూడా మార్చేయడం బహుశా దేశ చరిత్రలో ఇదే మొదటిసారి కావచ్చు అని, ఏ రాష్ట్రంలోనైనా, ఎక్కడైనా విద్యార్థులకు పరీక్షలు ఉదయాన్నే నిర్వహిస్తారని, కానీ అందుకు భిన్నంగా మన తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా మెజారిటీ ప్రభుత్వ పాఠశాలలో హిందూ విద్యార్థులే అధికంగా ఉంటారని కేవలం ఒక్కరిద్దరి విద్యార్థుల కోసం మెజారిటీ హిందూ విద్యార్థులు మండుటెండలో పాఠశాలకి రాడానికి ఇబ్బందులు పడతారని అన్నారు. వెంటనే రేవంత్ సర్కార్ ఈ ఉత్తర్వులను ఉపసంహరించుకొని రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఉదయాన్నే పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## పూర్ణోదయ స్కూల్లో "సైన్స్ ఫెయిర్" వేడుకలు

ఎల్బీనగర్,2 మార్చి : ఎల్బీనగర్ నియోజకవర్గ బి ఎన్ రెడ్డి నగర్ డివిజన్ యస్ కె డి నగర్ కాలనీలోని పూర్ణోదయ స్కూల్ నందు ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ (లెర్నింగ్ ఫెస్టివల్ -2025)ను బి.ఎన్.రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మీప్రసన్న విద్యార్థిని, విద్యార్థులు ఈ లెర్నింగ్ ఫెస్టివల్ సందర్భంగా వారు చేసిన ప్రాజెక్ట్ వర్క్ నమూనాలను, జాతీయ అంతర్జాతీయ పరిజ్ఞానంతో వారు తయారు చేసిన పరికరాలను తిలకించి అభినందించారు. విద్యార్థి విద్యార్థులు భవిష్యత్తులో డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, శాస్త్రవేత్తలుగా ఎంతో ఉన్నత స్థాయికి ఎదగాలని ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూర్ణోదయ స్కూల్ డైరెక్టర్ ఆదిత్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ప్రతిభ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి

### ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు బుడిగ వెంకటేష్

దేవరకొండ మార్చి 02 వార్త మిర్రర్ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ ప్రశ్న పత్రాలను దేవరకొండ కేంద్రంలో విడుదల చేయడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు మొదటిసారిగా కామన్ పరీక్షలు రాయడానికి సిద్ధమవుతున్న తరుణంలో విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు మరియు మొదటిసారి పరీక్షలకు హాజరై విద్యార్థులలో ఆందోళన భయం లాంటి వి ఉండకుండా విద్యార్థులు ధైర్యంగా పరీక్షలు రాయడం కోసం ఈ ప్రతిభా పరీక్షలు ఉపయోగపడుతుంది అన్నారు. విద్యార్థులు ఈ పోటీ ప్రపంచంలో నిలబడాలంటే విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మంచి మాటలతో పాస్ అయి ఉన్నత స్థానాలకు ఎదగాలని భారత విద్యార్థి పేడరేషన్ ఎస్ఎఫ్ఐ కోరుకుంటున్నారు. ప్రభుత్వ ,ప్రవేట్ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో చదువుకునే పేద మధ్య తరగతి విద్యార్థులు తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రణాళిక బద్ధంగా చదివితే కచ్చితంగా అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారని అన్నారు. విద్యార్థినీ విద్యార్థులు శ్రమ మీ ఆయుధం అయితే విజయం మీ బానిస అవుతుందని సంగతి గుర్తుంచుకోవాలని అన్నారులి. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఎప్పుడు బంద్ లు ఆందోళనలు కార్యక్రమాలు కాకుండా విద్యార్థులకు మోడల్ టాలెంట్ టెస్ట్, మోడల్ ఎంసెట్, మరియు విద్యార్థులకు క్రీడా పోటీ లాంటి నిర్వహించడం జరుగుతుందని అన్నారు. రవి



అస్తమిచని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన భగత్ సింగ్, చేగువేరా ఆశయాలతో స్వాతంత్ర ,ప్రజాస్వామ్య ,సోషలిజం లక్ష్యాలతో దేశభక్తి గల విద్యార్థి సంఘం గావుంటుందని అన్నారు . మా దేహం ముక్కలైన ఈ దేశాన్ని ముక్కలు కానివ్వమంటూ దృఢ సంకల్పంతో పనిచేస్తున్న భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ లో విద్యార్థులు చేరి అందరికీ విద్యా వైద్యం అందిచేంతవరకు భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ విద్యా రంగ సమస్యల పైపోరాటాలు నిర్వహిస్తుందని ఈ పోరాటంలో విద్యార్థులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ పదో తరగతి విద్యార్థుల జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ పరీక్ష కు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు .ఈ కార్యక్రమంలో ఎన్. గణేష్,సి.హెచ్ శివ , దత్తు, యశ్వంత్, సుందర్, శ్రీకాంత్, అనూష, శ్రావణి, సుకన్య, అంజలీ,తదితరులు పాల్గొన్నారు.






## వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన- మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

మల్కాపురం కె.ఆర్.సి ఫంక్షన్ హాల్ లోసర్వేల్ వాస్తవ్యులు బాలగోని అశోక్ గౌడ్-మంగమ్మ గార్ల కుమార్తె వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, మునుగోడు మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో సింగారం గ్రామానికి చెందిన గురుజ బిక్షమయ్య గౌడ్-అంజమ్మ గార్ల కుమారుడు నాగరాజ్ గౌడ్ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మారగోని ఆంజనేయులు గౌడ్, ఈ వివాహ వేడుకల్లో కొండ గిరి గౌడ్, సింగారం గ్రామ మాజీ సర్పంచ్ గుర్రాల పరమేష్ తదితరులు వివాహ వేడుకలో పాల్గొన్నారు



## తవ్వకాలల్లో బయట పడిన కాళికమాత అమ్మవారు

సంస్థాన్ నారాయణపుర్, మార్చి 02(వార్త మిర్రర్ నెట్వర్క్ ఇంచార్జ్ ఉప్పల వెంకటేష్ ):

యాదాద్రి భువనగిరి జిల్లా, సంస్థాన్ నారాయణపుర్ మండల జనగాం గ్రామపంచాయతీ పరిధిలోని ఆరెగూడెం దగ్గర లో ఉన్నా, వ్యవసాయ భూమిలో కాళికమాత అమ్మ వారు బయటికి రావడం గొప్ప వరమని అక్కడ ఉన్న రైతులు అన్నారు. సుమారు 10 ఫీట్ల లోతులో తవ్వడం జరిగిందని అక్కడున్న రైతు తెలియజేయడం జరిగింది. ఆ తవ్వకాలలో కాళికమాత రూపంతో ఉన్న అమ్మవారు దర్శనం ఇవ్వడం విశేషంగా మారింది. వెంటనే అక్కడ ఉన్నటువంటి గుడిలో ప్రతిష్ట చేసి పూజలు నిర్వహించారు. అమ్మవారు దీవెనలు గ్రామ ప్రజలకు అందరికీ ఉండాలని భక్తులు కోరారు.

## జగిత్యాలలో నేటి ప్రజావాణి రద్దు

### జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్




వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) మార్చి 2జగిత్యాల జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నేడు (సోమవారం) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం రోజున ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు.



## స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు.. హైదరాబాద్?లో తులం రేట్ ఎంత ఉందంటే

బంగారం ధరలు కొన్ని రోజులుగా పరుగులు పెడుతున్న సంగతి తెలిసిందే. భారతీయులకు బంగారం అంటే ఆసక్తి ఎక్కువ. అదే సమయంలో ఇప్పుడు పెళ్లిళ్ల సీజన్ నడుస్తుంది. దీంతో పసిడి ధరలకు రెక్కలొచ్చాయి. రోజు రోజు దేశీయ మార్కెట్లో గోల్డ్ రేట్స్ పెరుగుతున్నాయి. కానీ గత రెండు రోజులుగా పసిడి దిగొస్తుంది.ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో పెళ్లిళ్ల సీజన్ నడుస్తుంది. ఈ క్రమంలోనే బంగారం కొనుగోలు చేయడానికి సామాన్యులు ఆసక్తి చూపిస్తున్నారు. అయితే గత కొన్ని రోజులుగా బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి. బంగారంపై పెట్టుబడులు పెట్టేవారికి సైతం షాకిస్తున్నాయి. అయితే గత రెండు రోజులుగా పసిడి ధరలు తగ్గుతున్నాయి. సోమవారం ఉదయం దేశీయ మార్కెట్లో గోల్డ్ రేట్స్ స్వల్పంగా తగ్గాయి. మార్చి 3న ఉదయం 7 గంటల సమయానికి 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.86, 610 ఉండగా.. 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.79,390కి చేరింది. మరోవైపు తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లోనూ బంగారం ధరలలో మార్పులు జరిగాయి.. ఇక దేశంలోని పలు ప్రధాన నగరాల్లోని బంగారం ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందామా.తెలుగు రాష్ట్రాల్లో బంగారం ధరలు.. సోమవారం ఉదయం హైదరాబాద్ మార్కెట్లో 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ.86,610 ఉండగా.. 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.79,390కి చేరింది. హైదరాబాద్ తోపాటు విజయవాడ, విశాఖపట్నం, నెల్లూరు, వరంగల్, నిజామాబాద్, కరీంనగర్ లోనూ బంగారం ధరలు ఇలాగే కొనసాగుతున్నాయి.దేశంలోని పలు నగరాల్లో బంగారం ధరలు.. దేశీయ ఆర్థిక రాజధాని ముంబైలో 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రూ.86,610 కొనసాగుతుండగా..10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ. 79,390కి చేరింది. అలాగే ఢిల్లీలో 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రూ.86,760 ఉండగా.. 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ. 79,540గా ఉంది. ఇక చెన్నైలో 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రూ.86,610 ఉండగా, 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ. 79,390గా ఉంది. బెంగళూరులో 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రూ.86,610కి చేరగా.. 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ. 79,390కి చేరింది.

## 1 కోటి మంది ఉద్యోగులు, పెన్షనర్లకు శుభవార్త.. మార్చి 5న కీలక ప్రకటన

ఈ నిర్ణయం వల్ల దాదాపు కోటి మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ప్రయోజనం పొందుతారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం.. పెన్షనర్లకు ఇచ్చే డీఏ, డియర్‌నెస్ రిలీఫ్ (డీఆర్) సంవత్సరానికి రెండుసార్లు – జనవరి, జూలైలలో సవరిస్తారు. ఈ.. కేంద్ర ప్రభుత్వం మార్చి 5న డీఏ పెంపును ప్రకటించవచ్చు. వచ్చే బుధవారం క్యాబినెట్ సమావేశం జరగనుంది. గత సంవత్సరాల రికార్డును పరిశీలిస్తే, హోలీకి ముందు సంవత్సరం ప్రారంభంలో పెరిగే డీఏ పెంపును ప్రభుత్వం ప్రకటించింది. మార్చి 5న ప్రభుత్వం డీఏను పెంచే అవకాశం ఉంది. హోలీ (హోలీ 2025)కి ముందు ఉద్యోగులు, పెన్షనర్లకు శు భవార్త అందుతుంది. 7వ వేతన సంఘం ప్రకారం, డీఏను సంవత్సరానికి రెండుసార్లు పెంచుతారు. మొదటి పెంపు జనవరి 1 నుండి, రెండవది జూలై 1 నుండి అమల్లోకి వస్తుంది. 2025లో మొదటి పెంపు జనవరి 1, 2025 నుండి అమల్లోకి వస్తుంది. ప్రభుత్వం ఎప్పుడైనా తన అధికారిక ప్రకటన చేయవచ్చు. కానీ ఇది జనవరి 1, 2025 నుండి వర్తిస్తుందని తెలుస్తోంది.డీఏ ఎంత పెరుగుతుంది?కేంద్ర ప్రభుత్వం త్వరలో హోలీ నాడు తన ఉద్యోగులకు శుభవార్త అందించవచ్చు. ప్రభుత్వం %ణూ%లో 3 నుండి 4 శాతం పెంపును ప్రకటించే అవకాశం ఉంది. ఇదే జరిగితే కేంద్ర ప్రభుత్వ ఎంట్రీ లెవల్ ఉద్యోగుల జీతం పెరుగుతుంది. నెలకు రూ. 18,000 బేసిక్ జీతం ఉన్న ఉద్యోగులు నెలకు రూ. 540 నుండి రూ. 720 వరకు పెరుగుతారు.కరువు భత్యం ఎలా లెక్కిస్తారు..?ఒక ఉద్యోగి జీతం రూ. 30,000, అతని ప్రాథమిక జీతం రూ. 18,000 అయితే, అతను ప్రస్తుతం 50% అంటే రూ. 9,000 డీఏ పొందుతాడు. 3% పెరుగుదల ఉంటే డీఏ రూ. 9,540కి పెరుగుతుంది. దీనివల్ల జీతం రూ. 540 పెరుగుతుంది. అదే సమయంలో 4% పెరుగుదలతో డీఏ రూ. 9,720 అవుతుంది. జీతం రూ. 720 పెరుగుతుంది.గత సంవత్సరం ఎంత పెరిగింది? మార్చి 2024లో ప్రభుత్వం డీఏని 4% పెంచి 50%కి పెంచింది. దీని తర్వాత అక్టోబర్ 2024లో 3% పెరుగుదల కనిపించింది. దీని వలన డీఏ 53% అయింది. ఇప్పుడు జనవరి 2025 నుండి డీఏ మళ్ళీ 3-4% పెరుగుతుందని అంచనా.